విశాలాంధ్ర విజయనగరం

పేజ నెం. 10

ఆదివారం[illegible] 2024

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : వివిధ పోలీస్ కేసుల్లో జైలుకు వెళ్లిన ఖైదీలకు బెయిల్ పెట్టుకున్న ఆర్థిక స్తోమత లేని అర్హులైన వారికి మండల న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎస్ అరుణ శ్రీ తెలిపారు. సబ్ జైల్లో బెయిల్ రాకుండా ఎవరైనా ఉంటే ఉచిత న్యాయ సేవలకు దరఖాస్తు చేయాలని ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మంగళ వారం పట్టణం స్థానిక సబ్ జైల్లో గల ఖైదీలను సబ్ జైల్లో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు. సబ్ జైల్లో అందిస్తున్న ఆహార పదార్థాలను సక్రంగా అందిస్తున్నారా లేదని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలునాయ చట్టాల పైన ఖైదీలకు అవగాహన కల్పించారు.

అభ్యర్థులు ప్రవర్తనా నియమావళిని పాటించాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - విజయనగరం : ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్‌పై అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా, వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ పాల్గొని అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రతీ అభ్యర్థి ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ రోజు నుంచి మే 7 వరకు ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీని చేపట్టినట్టు తెలిపారు. ఈ స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్లను కూడా అందజేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎటువంటి పార్టీ గుర్తు గానీ, రంగు, పేరు లేకుండా మాత్రమే అనధికారికంగా ఓటరు స్లిప్పులను పంచుకోవచ్చునని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపల ఎక్కడా పార్టీ బూత్‌లను ఏర్పాటు చేయకూడదన్నారు. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తరలించడానికి వాహనాలను ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. డమ్మీ బ్యాలెట్ పత్రాలను ప్రచురించేటప్పుడు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. అంధులకోసం బ్రెయిలీలో కూడా నమూనా బ్యాలెట్ పత్రాలను పోలింగ్ బూత్‌లవద్ద ఉంచుతామన్నారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఇవిఎంలను ర్యాండమైజేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని, మే 1న రెండో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్, ఆబ్‌సెంటీ ఓటింగ్ ప్రక్రియలను వివరించారు. హెూమ్ ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లేటప్పుడు అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్స్ తమతోపాటు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని స్పష్టం చేశారు. పత్రికలు, టివిల్లో ఎన్నికల ప్రచార ప్రకటనలకు ఎంసిఎంసి నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో వ్యక్తిగత దూషణలు చేయకూడదని, కించపరిచేలా మాట్లాడ కూడదని అన్నారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇవిఎంలపై ఎటువంటి అపోహలు వద్దని, వాటిని ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదని ఇప్పటికే నిరూపణ అయ్యిందని, న్యాయస్థానం కూడా నిర్ధారించిందని తెలిపారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన నియమ నిబంధనలను వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్‌దీప్ వివరించారు. అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు వరకు ఖర్చు చేయవచ్చునని తెలిపారు. పోటీ చేసే ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ట్రైనింగ్స్ నోడల్ ఆఫీసర్ సుధాకరరావు, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : శ్రీ వాసవీ ఆర్యవైశ్య సేవాసంఘం కంటోన్మెంట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. మంగళ వారం స్థానిక ఆర్.అండ్.బి.జంక్షన్ బస్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ముమ్మిడి శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవితాపం ఎక్కువగా ఉన్నందు వల్ల ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. తలకు టోపీ ధరించాలని, నిమ్మరసం, మంచినీరు, పళ్ళ రసాలుకొబ్బరి నీళ్లు తరచు తాగడం వలన దాహార్తి తగ్గుతుందన్నారు. 2024-25 అధ్యక్షుడు తవ్వా మోహనరావు మాట్లాడుతూ బాటసారులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటినుండి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చలివేంద్రం 60 రోజులపాటు నిర్వహించ బోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి త్రినాధ్, కొల్లా సాయిరాజు, వద్దాది ఈశ్వరరావు, ఉప్పల కాశి, కె.వి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట గ్రామదేవత శ్రీదారగంగమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలను తీర్చే ఎస్.కోట గ్రామదేవత శ్రీదారగంగమ్మ తల్లిని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాస రావు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అగ్నిహెూత్రం రాజగో పాలాచార్యులు వేదమంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు వెంట రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రెహ్మాన్, ఎంపీటీసీ కడారి అప్పయ్య, సీనియర్ నాయకులు శానాపతి చంద్రరావు, ట్రస్టు బోర్డు డైరెక్టర్లు కోడూరు శ్రీనివాస్, యలమంచిలి ఈశ్వరరావు, కడారి జయశంకర్ పాల్గొన్నారు.

వైసీపీ నుండి తెదేపాలోకి చేరికలు



విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : విజయనగరం అశోక్ బంగ్లాలో మంగళవారం 15వ డివిజన్ కు చెందిన దున్న రాంబాబు, దండు హరి, పోతాబత్తుల వెంకటరావు, గండు శ్రీనివాసరావు తో పాటు 50 కుటుంబాలు మరియు 49వ డివిజన్ కు చెందిన భవిరి నాగభూషణ్, తలే రామకృష్ణ, బుద్దా నాగరాజు, తోలాపు బాలకృష్ణ గారితో పాటు 50 కుటుంబాలు వారు మొత్తం 100 కుటుంబాలు తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. వారందరికి తెలుగుదేశం కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కోటేశ్వరరావు గారు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

బాపూజీ వృద్ధాశ్రమానికి రూ.11000 వితరణ

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని రావివలస రోడ్డు నందు గల శ్రీశ్రీశ్రీ బాపూజీ వృద్ధాశ్రమానికి మండలంలోని ఇటకర్ల పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మీసాల శ్రీనివాస రావు 11 వేల రూపాయలు వితరణగా అందజేశారు. మీసాల శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులు వెంకటరమణ జ్ఞాపకార్థం శ్రీ శ్రీ శ్రీ బాపూజీ వృద్ధా శ్రమానికి వితరణగా 11 వేల రూపాయలు నగదును వృద్ధాశ్రమం నిర్వా హకుడు కోట్ల లక్ష్మణరావునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వా హకుడు కోట్ల లక్ష్మణరావు మీసాల శ్రీనివాసరావు వృద్ధులు పాల్గొన్నారు.

సాయి ఆసుపత్రిలో లేజర్ సర్జరీలు

పేద వారికి అందుబాటులోనే వైద్యసేవలు

మీడియా సమావేశంలో డాక్టర్ అక్కెన శ్రీరామమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలో మొట్టమెదటి సారిగా కోత లేకుండా లేజర్ ద్వారా ఆపరేషన్ చేసే ప్రక్రియను శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అక్కెన శ్రీరామమూర్తి తెలిపారు. మంగళ వారం ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయి ఆసుపత్రిలో గత ఆరు సంవత్సరాలుగా జనరల్ లేపరోస్కోపిక్ సర్జన్ గా ఎంతో మందికి విజయ వంతంగా శస్త్ర చికిత్సలు చేసిన డాక్టర్ కట్టమూరి సింధూరిచే ఈ లేజర్ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవలే డాక్టర్ సింధూరి ముంబయ్‌లో లేజర్ చికిత్స ను విజయవంతంగా పూర్తిచేసారని సాయి ఆసుపత్రిలో ఇక నుంచి లేజర్ చికిత్సలు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ సింధూరి మాట్లా డుతూ ఈ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీరామమూర్తిగారు సాయి ట్రస్టు ద్వారా ఎంతో మంది పేదవారికి వైద్యసేవలందిస్తున్నారని, ఈ నేపథ్యంలో లేజర్ చికిత్సలు కూడా సామాన్యుడుకి అందుబాటులోకి తెచ్చారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా నారాల వాపులు(ఉబ్బిన సిరలు) వేరికోసే వెయిన్స్, మూలవ్యాధి, ఫిషర్స్, పిష్టులా వంటి వ్యాధులకు నొప్పి ,కోత లేకుండా లేజర్ ద్వారా ఆపరేషన్ చేస్తామని, ఒక్క రోజులోనే ఆపరేషన్ పూర్తిచేసి డిశ్చార్జ్ కూడా ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది నాలుగెస్సుల రాజు, ఆసుపత్రి ఎండీ అక్కెన లక్ష్మి, జనరల్ ఫిజిషయన్ డాక్టర్ సుధామాధురి పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లానలను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నియోజకవర్గం మున్సిపాలిటీ 31వ వార్డు తారకరామా కాలనీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినఅప్పల నాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధిని గుర్తు చేస్తూ ముందడుగు వేశారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రతిపక్షాలన్నీ ఏకమై గుంపుగా వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూ చించారు. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కట్టుబడి పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, విజయనగరం జిల్లా లోక్ సభ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్‌కి తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, వార్డు కౌన్సిల్ సభ్యులు వాడపల్లి వనిజ మనోజ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, జేసిఎస్ కన్వీనర్లు తమ్మి రెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు, న్యాయవాది రూంకానా ప్రసాద్, దాసర అప్పలరా, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ మార్పు

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు

విశాలాంధ్ర - మెంటాడ : ఏపీ భవిష్యత్ చంద్రబాబు తోనే మారనుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి కొంపంగి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కూనిబిల్లి శ్రీనివాసరావు చలుమూరి వెంకట్రావు సమక్షంలో టిడిపి పార్టీ లో చేరడం అయినది అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు ఆధ్వ ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. వైసీపీకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. బాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందు తుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. వైసీపీను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వారికి వెంకట్రావు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గెద్ద అన్నవరం సిరిపురం గురు నాయుడు జయితి మాజీ యం.పి.టి.సి మణిపూరి రామచంద్రుడు బిజెపి నాయకులు తాడ్డి సూర్యనారాయణ జనసేన నాయకులు టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అప్పుల కుప్పగా రాష్ట్రం : దాసరి రాము

విశాలాంధ్ర - భోగాపురం : సంపదను సృష్టించ కుండా వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రము అప్పుల కుప్పగా మార్చిందని దక్షిణ భారత దేశ కాపు తెలగ బలిజ తూర్పు కాపు కన్వీనర్ దాసరి రాము విమర్శించారు. గల్ఫ్ జనసేన కన్వీనర్ చందక రామదాసు, జిల్లా తెలగ కన్వీనర్ మురళి, టిఎన్‌టియుసి తెలగ నాడు ట్రేడ్ యూనియన్ కన్వీనర్ విక్రం జగన్నాథం మిరకిల్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి పాలన అగమ్యగోచరంగా ఉందన్నారు. తారక రామ తీర్థ సాగర ప్రాజెక్టు, తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు పట్టించుకోకుండా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని ఎడారి చేసారని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది తీసుకొచ్చి తరతరాలుగా వారసత్వంగా వచ్చిన భూమి రైతులనుండి బలవంతంగా లాక్కొనే చట్టాన్నిఈ దగాకోరు ప్రభుత్వం తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. ఈ జగన్ రెడ్డికి రైతు సాగు భూమికి అసలు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి హామీ కూలికి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పాలకులకు ఇవేమి పట్టడం లేదని విమానాశ్రయ భూముల్లో ఏమైనా నొక్కేద్దామా, విమానాశ్రయం పరిసర భూముల్లో డి పట్టా భూములు ఉంటే లాగేసుకుని అమ్ముకుందామా అని ఆలోచిస్తున్నారే తప్ప ఈ యువతకి ఉపాధి కల్పిద్దామని ఉద్యోగ అవకాశాలు కల్పిద్దామని ఏ రకంగా కూడా ఆలోచించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంపీ అభ్యర్థి కి సైకిల్ గుర్తు పైన వేసి కలిశెట్టిని, ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు పైన ఓటువేసి విద్యావేత్త, పారిశ్రామిక వేత్త అయిన లోకం నాగ మాధవి ని ఎమ్మెల్యే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మట్టా అయ్యప్ప రెడ్డి, చెల్లుబోయిన నర్సింగరావు, డైరెక్టర్ మైలపల్లి నరసింహులు, బాల అప్పలరాజు పాల్గొన్నారు.

జగనన్న చేసిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

మంత్రి బొత్స సత్యనారాయణ

మెరకముడిదాం - విశాలాంధ్ర : రాష్ట్రంలో "పేదల సంక్షేమమే" "జగనన్న ధ్యేయమని" మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మంగళ వారం నాడు మెరక ముడిదాం, ఊటపల్లి, శ్యామయ వలస, పులుగుమ్మి లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ప్రజలను ఉద్దేశించి మంత్రి బొత్స మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన నుంచి వాలంటీర్ల ద్వారా అవ్వ తాతలకు ఒకటో తారీకు నాడు నేరుగా మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అర్హత ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధి దారులు బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుందని ఏటు వంటి అవినీతికి అక్రమాలకు తోవ లేకుండా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అని, గతంలో ఏ చిన్న పనికైనా మండల కేంద్రానికి వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని సచివాలయాల్లో అన్ని సేవలు అందుతున్నాయి అని రాజకీయాలక తీతంగా పథకాలు అందించే ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయన కొనియాడారు. కార్పోరేట్ స్కూల్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువులు అందుతున్నాయి. విద్యార్థుల చదువుల నిమిత్తం అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా వసతి, సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిం దన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమం శూన్యం మన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మంత్రి బొత్స సత్యనారాయణ ప్రత్యేకంగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో తెలియని నాయకులు అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నరు దేశంలోని లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రం అమలవు తున్నాయని. ఈ పథకాలను చూసి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధమవుతున్నారని అన్నారు. చరిత్రలో ఇదే ప్రథమ అని ఆయన అన్నారు కావున సంక్షేమాన్ని చూసి తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ప్రార్థిస్తున్నాం అని అన్నారు, పదిహేను కుటుంబలు వైస్సార్సీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు డాక్టర్ బొత్స సందీప్ శిరువూరు వెంకటరమణ రాజు, కోట్ల వెంకట్రావు, తాడ్డే వేణుగోపాలరావు బి నరేష్ కే శివరామకృష్ణ ప్రసాద్ సర్పంచులు ఎంపిటిసిలో పాల్గొన్నారు.

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన గెలుపు కోసం కాలినడకన సింహాచలం చేరుకున్న వీర అభిమానులు

విశాలాంధ్ర - బొబ్బిలి : కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) అఖండ విజయం సాధించాలని కోరుకుంటూ.. కాలినడకన గొల్లపల్లి శ్రీ దాడితల్లి అమ్మవారి కోవెల నుండి సింహాచలం సింహాద్రి అప్పన్న దేవస్థానం వరకు కాలినడకతో గత నాలుగు రోజుల నుండి కాలినడకతో బయలుదేరిన వీరాభిమానులు లోచర్ల కుమార్, పొందూరు పవన్‌లు మంగళవారం సింహాద్రి అప్పన్న ను దర్శించుకొని బేబీ నాయన అఖండ విజయంతో గెలవాలని, నియోజకవర్గం ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, సింహాచలం సింహాద్రి అప్పన్న కు పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాం..ఆదరించండి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఈ ఐదేళ్లలో ప్రతి ఇంటికి అవినీతి రహితంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాం.. ఆదరించండని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను వేసి ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అభ్యర్థించారు. ఎస్.కోట మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసొంపురం-2, మరుపల్లి తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్ళి వేతనదారులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు జగనన్న అందించిన సంక్షేమాలు ప్రతి ఇంటికి చేరాయని గుర్తు చేశారు. అవినీతి రహిత పాలన ఒక జగనన్న పాలలోనే సాధ్యం అయ్యిందనీ స్పష్టం చేశారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కాబట్టి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని ఓటువేసి గెలిపించాలని కోరారు. ఇక 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిందని స్పష్టం చేశారు. మళ్లీ చక్కటి సంక్షేమ పథకాలను మ్యానిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. ఇక బూటకపు హామీలతో కూటమి కట్టి వస్తున్న టీడీపీ బీజేపీ, జనసేన పార్టీలకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, జేసీఎస్ మండల ఇంచార్జి వాకాడ సతీష్, స్థానిక నాయకుడు సుంకరి భార్గవ్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ...

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

ఎస్ కోట నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి

విశాలాంధ్ర - వేపాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్న రాష్ట్రం అభివృద్ధి చేందాలన్న ఇండియా కూటమి, జాతీయ కాంగ్రెస్ తోనే సాధ్యమని శృంగవరపుకోట నియోజకవర్గం ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి అన్నారు. మండలంలోని వేపాడ, వల్లంపూడి గ్రామాలలో మంగళవారం ఆయన గడపగడపకి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిలబడి పేదల అభివృద్ధికి దోహదపడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని అలాంటి పార్టీని రాష్ట్రంలో మరలా గెలిపించుకుంటే రాష్ట్రానికి ప్రత్యేక హెూదాతో పాటు రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఇండియా కూటమి పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హెూదా 10 సంవత్సరాల వరకు, ఉచిత విద్య కేజీ టు పీజీ వరకు, ఉద్యోగాలు కేంద్రం నుండి 30 లక్షలు రాష్ట్రం నుండి 2.25 లక్షలు, రైతు రుణమాఫీ రూ.2 లక్షలు వరకు, రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర,ఇల్లు లేని నిరుపేదలకు రూ.5లక్షలతో ఇల్లు నిర్మాణం, ఉపాధి హామీ కూలీలకు రోజుకి రూ.400 రూపాయలు వేతనం, వృద్ధులకు వితంతువులకు రూ.4వేల పింఛన్, వికలాంగులకు రూ. 6 వేలు పింఛన్, ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి అందేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా విశాఖ పార్లమెంట్ అభ్యర్థి జి.సత్యరెడ్డిని శృంగవరపుకోట ఎమ్మెల్యే అభ్యర్థిగా గేదెల తిరుపతి అయిన నన్ను రానున్న సార్వత్రిక ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ నాయకులు కె.సత్యారావు, హెచ్. నానాజీ, గురు మోహన్ రావు, గోకాడ సత్య రావు, కె వీరభద్రరావులు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి మండలం, నిమ్మలవలస, దేవం పోదిలాం, కర్లాం బేవారపేట గ్రామంల పరిధిలో ఉపాధిహామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలు దగ్గరకు వెళ్లి వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 13 వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌కి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ధీర సంస్థ చైర్మన్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు బొచ్చ సత్యనారాయణ తనయుడు డాక్టర్ బొత్స సందీప్, చీపురుపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, యువ నాయకులు ఎంపీ తనయుడు బెల్లాన వంశీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా బొత్స సందీప్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, నాయకులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై తమకు ఎంతో నమ్మకం ఉందని పార్టీలకు అతీతంగా అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు అభివృద్ధి జరుగుతుందని అన్నారు మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును లిఫ్యాన్ గుర్తుపై ఓటు వేసిలి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులుగా బొత్స సత్యనారాయణ విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నారు కావున మీ రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ రాష్ట్రం లో అవినీతి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు, అక్కడ ఉన్న ప్రజలు అందురూ ముక్త ఖటంతో మా ఓటుని ఆయుధంగా చేసుకుని హింసా రాజకీయాలు చేసే చంద్రబాబు నాయుడిని, పవన్ కళ్యాణ్ సైతం చిత్తు చిత్తుగా ఓడించి ఈ రాష్ట్రం నుంచి శాశ్వతంగా హైదరాబాద్ కి తరిమి కొట్టడానికి మేము అంత సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార్ల శ్రీనుబాబు, నీలంనాయుడు, చింతాడ చంద్ర, చింతాడ లక్ష్మణ, బొల్లి గురు నాయుడు, పొదిలాం శ్రీను, బాణాన శ్రీను బాణాన రమణ, చీపురుపల్లి నియో జక వర్గం సోషల్ మీడియా కో -కన్వీనర్ ప్రభాత్ కుమార్, వినోద్, మంగరాజు, భాష స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈఏడాది నుంచి జామిలో ఇంటర్ కళాశాల ప్రారంభం

విశాలాంధ్ర - జామి : మండల వాసులు ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న ఇంటర్ విద్యను అందించే కళాశాల కోరిక ఈఏడాదినుంచి నెరవేరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తూ ప్లస్‌టూకు అనుమతి నిచ్చారు. అందులో భాగంగా ఈఏడాది నుంచి ఇంటర్ విద్యను హైస్కూల్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ నేతల ప్రమేయం, అట్టహాసం లేకుండానే అడ్మిషన్లను ప్రారంభించారు. ఈఏడాది జామి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్ కళాశాలలో ఎంపిసి, సిఇసి గ్రూపులను మాత్రమే ప్రవేశపెట్టారు. ఇందుకు సంభందించి అడ్మిషన్లను పాఠశాల యాజమాన్యం విద్యార్థులనుంచి ఆహ్వానిస్తోంది. కళాశాల ఏర్పాటుపై పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్ విద్యకు అన్ని ఏర్పాటు చేసామని, అడ్మిషన్‌లను తీసుకుంటున్నామని చెప్పారు. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవు తాయన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న జామిలోని కళాశాలలోచేరాలని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కోరారు.

ఎపిటిఎఫ్ (1938) గౌరవ అధ్యక్షులుగా మీసాల వెంకటరమణ

విశాలాంధ్ర - గరివిడి : ఈ నెల 29న విజయనగరం యూత్ హాస్టలులో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో గరివిడి మండలం కుమరాం పాలవలస మండల ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు మీసాల వెంటరమణ రెండవ సారి ఏ.పి.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మండలంలో కొండశంభాం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎవి శ్రీనువాస్ అదనపు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరు తమకు అప్పగించిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎపిటి యఫ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికికృషి చేస్తామని చెప్పారు. వీరి ఎన్నికపట్ల ఐఫియా జాతీయ ఉపాధ్యక్షులు వై సత్యం, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జగన్నాధరావు, యమ్.అచ్చింనాయుడు, గౌరవ అధ్యక్షులు ఆర్.రామునాయుడు, డి.అప్పన్న, వై.జయప్రసాద్, జివి.రమణ, డి.రవివర్మ, కె.ఈశ్వరరావు మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు.

ప్రతీఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలి

తహశీల్దార్ రాంబాయి

విశాలాంధ్ర - జామి : వచ్చే ఎన్నికలలో ఓటుహక్కున్న ప్రతీ ఒక్కరు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని మండల తహశీల్దార్ జి.రాంబాయి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన జామిలో ఓటు వినియోగంపై కళాజాతబృందాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా తహశీల్దార్ ఓటు హక్కు వినియోగంపై మాట్లాడారు. వృద్దులకు, నడవలేని వారికి ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించు కునే అవకాశం ఎన్నికల కమీషన్ ఇచ్చింద న్నారు. అనంతరం కళాజాత బృందాలు ప్రజలకు తమ పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డిటి సునీత, ఆర్ఐ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మెంటాడ : మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ కారణంగా తూతూ మంత్రంగా నిర్వహించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి గోకుల్ కృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ తిరుపతిరావు, చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి జిలానీభాష తదితరులు తమ శాఖలలో ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీబాయి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా అభివృద్ధిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదన్నారు. ప్రస్తుతము ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఉపాధి పనులు చేపట్టే చోట్ల తాటాకు పందిళ్లు వేసుకోవాలని అలాగే ప్రతి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారి విమల కుమారికి సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లు విషయములో ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరికి అందేటట్లు ఏర్పాట్లు చేయడం జరిగిందని పెన్షన్ లబ్ధిదారులకు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు .అంగవైకల్యము అనారోగ్యంతో ఉన్నవారికి సచివాలయ సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, ఏ.పి.యమ్ సత్యనారాయణ ఏపీవో చిన్నప్పయ్యహెచ్.వి జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్ హైమావతి పలు గ్రామాల చెందిన సర్పంచులు ఎంపీటీసీలు ఇతర శాఖ చెందిన అధికారులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో ఎన్నికల ప్రచారానికి రానున్న సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - బొబ్బిలి : రేపు ఉదయం బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బొబ్బిలి ఎన్నికల ప్రచారంకు వస్తున్నారు. ముఖ్య మంత్రి వస్తుం డటంతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ (కేంద్ర ఎస్పీజీ బలగాలు పెద్ద ఎత్తున చేరుకున్నాయి. హెలిప్యాడ్ దగ్గర నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా రైల్వే జంక్షన్ ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు నుంచి రాణి మల్లమ్మ దేవి పార్క్ వద్ద బహిరంగ సభ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తారు. బొబ్బిలి పట్టణం మొత్తాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నాయి.రేపు అత్యధికంగా జనాభా రానుండడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర ఎస్పీజీ బలగాలు(సిఐఎస్ఎఫ్) సిబ్బంది ముందుగానే డ్రోన్ కెమెరాలు,సిగ్నలింగ్ వాహనాలతో బొబ్బిలి మొత్తం పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఉదయం 8 గంటలకు చేరుకుని ర్యాలీగా పాల్గొని వైఎస్సార్సీపీ క్యాంప్ కార్యాలయంలోకి చేరుకుని అక్కడ రాజీనామా చేసిన వాలంటీర్స్‌తో, సోషల్ మీడియా కన్వీనర్ లతో, కార్యకర్తలతో ముచ్చటించి,10 గంటకు కళాభారతి ఆడిటోరియం వద్ద సభలో పాల్గొంటారు. రేపు జరుగు సీఎం సభా స్థలాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైవి సుబ్బారెడ్డి స్థానిక నాయకులతో పరిశీలన చేశారు. పరిశీలనలో పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుందర పేటలో కోలాటం వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - భోగాపురం : తెలుగు జానపదుల్లో ఆబాలగోపాలాన్ని అలరించిన సామూహిక కళారూపాల్లో కోలాటం ఒకటి. పగలంతా పొలం పనులతో అలసిపోయే పల్లె వాసులకు ఆటవిడుపులు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తాయి. శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే ఈ కళకు పూర్వవైభవం దిశగా పలు గ్రామాల్లో కృషి జరుగుతోంది. మహిళలు ఉత్సాహంగా సంప్రదాయ కోలాటాన్ని నేర్చుకునేందుకు ఉత్సాహంగా కదిలివస్తున్నారు. మండలంలో సుందరపేట గ్రామంలో వనితలకు కోలాటం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు రామిశెట్టి వెంకన్న,గుండాల వెంకటాద్రి సమక్షం లో ఉపాధ్యాయులు పడాల చంద్ర శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఈ కోలాటం అనే నృత్య ప్రక్రియ పూర్వకాలం నుండి గ్రామీణ ప్రాంతాలలో ఉండేది. భగవత్ కార్యక్రమాలు ఉత్సవాలు జరిగేటప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో వీటి నిర్వహణ ఉంటుందని తెలిపారు. ప్రాచిన కళలన్ని అంతరించి పోతున్నాయని వాటన్నిటిని రక్షించుకోవలసిన భాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ డిజిటల్ యుగం లో సంప్రదాయ నృత్య రీతులు గ్రామీణ యువతులకు నేర్పించే ఉద్దేశ్యంతో కోలాటలో శిక్షణ ఇచ్చే వారిని రప్పించామని అన్నారు. వేసవి లో రెండు నెలల పాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమయిన కోలాటం కర్రలు, ఇతర సామాగ్రినీ పడాల చంద్ర శేఖర్ సమకూర్చారు.

నిరుద్యోగ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్కిల్ హబ్‌లో నిరుద్యోగ యువతకు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ వి.సుధీర్ మాట్లాడుతూ కమ్యూ నికేషన్స్ ఏ విధంగా మెరుగు పరు చుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. అందులో మొదటిది వినడం నేర్చుకోవాలి, మాట్లాడుతు న్నప్పుడైనా, రాసినప్పుడైనా మీరిచ్చే సందేశం సులభంగా అర్థమయ్యేలా ఉండాలని సూచించారు. అదే విధంగా సరళమైన భాషను వాడాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. కేశవరావు మాట్లాడుతూ కమ్యూనికేషన్ అంటే మాటలే కాదు.. శారీరక కదలికలు కూడా చాలా ముఖ్యమని, అవి మాటలను మరింత ఎఫెక్టివ్ గా మారుస్తాయని తెలిపారు. స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఈరన్న మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువత కూడా ఉద్యోగ అవకాశం పొందాలంటే టెక్నికల్ స్కిల్స్ తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా ఉండాలని తెలిపారు. ఏం చదువుకున్నా, ఏ ఉద్యోగం చేస్తున్నాం, ఏ రంగంలో ఉన్నాం అనే దాంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి తప్పకుండా ఉండవలసిన నైపుణ్యం కమ్యూనికేషన్ అని గుర్తు చేశారు. మీ అభిప్రాయాలను, ఆలోచనలను, భావాలను పంచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.వాసుదేవరావు , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె.భాస్కరరావు, అధ్యాపకులు షేక్ వలి ఖాన్, ఆర్.శ్రీలక్ష్మి, కె.అప్పలరాజు, పి.భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

37వ డివిజన్ బీసీ కాలనీలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 37వ డివిజన్ బిసి కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైసిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఆమె తండ్రి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కడియాల రామకృష్ణతో కలిసి ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో కోలగట్ల వీరభద్ర స్వామికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కోలగట్ల శ్రావణి రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేసారన్నారు. వార్డు పర్యటనలు పేరిట ప్రతి ప్రాంతంలో తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును పరిశీలిస్తూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను చూపారన్నారు. నగర సుందరీకరణలో భాగంగా ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేశారన్నారు. ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చేపడుతూ ప్రజా పాలన ఏ విధంగా ఉంటుందో చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మిందే రాధారాణి పాల్గొన్నారు.

పట్టపగలే పశువులు మేపుతున్నమహిళ తాళి తెంపిన దొంగలు

విశాలాంధ్ర - వంగర : మండలంలో మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన చింత చిన్నమ్మడు మెడలో పట్ట పగలే మధ్యాహ్నం సుమారు మూడున్నర గంటలు సమయంలో మెడలో తాళిని ఇరువురు దొంగలు తెంచుకు పోయారు. సోమవారం నాడు ఆమె తమ పశువుల మే పుకు గ్రామానికి కిలో మీటరు దూరం కు తోలుకొని వెల్లారుఅక్కడ మేపు తుండగానే చోరీ జరిగింది. రాజాం వంగర ప్రధాన రోడ్డులో మెట్ట మగ్గూరు,మద్దువలస గ్రామ.మధ్యలో రోడ్డు పక్కనే పశువులను ఆమె మేపుతుండగా, పట్టపగలే రోడ్డు మీదుగా టూ వీలర్ తో వచ్చిన ఇరువురు దొంగలు పట్ట పగలే, ఆవులు మేపుతున్న మహిళా మేడలో బంగారం తాళిని చూసి కొంత సేపు ఆమె కు సమీపంలో వేచి ఉండి ఆ రోడ్డు మీదుగా ఎవరూ రాక పోవటం చూసిన ఆ బండితో అక్కడ ఉన్న దొంగలు చిన్నమ్మడు మేడలో ఉన్న సుమారుగా రెండో తులాల పై చిలుక బంగారం తాళిని దొంగలు తెంచుకుని వెంటనే ద్విచక్ర వాహనంపై వారు పరారయ్యారు.

టీడీపీను వీడీ వైస్సార్సీపీలో చేరికలు

విశాలాంధ్ర - బొబ్బిలి : నియోజకవర్గ పరిధి బాడింగి మండలం వాడాడ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వాడాడ సర్పంచ్ పూడి సూర్యనారాయణ, పూడి కృష్ణ మార్పిన సత్యన్నాయుడు, గొట్టాపు రామారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయనికి విచ్చేసి మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్సీపీ తీర్ధం పుచ్చుకున్నారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా పార్టీలో చేరామని, పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే శంబంగి పనితీరును మెచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుకై కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వ్యక్తుల లోచర్ల తాతబాబు, లోచర్ల తిరుపతి, లోచర్ల శంకర్రావు, లోచర్ల కృష్ణ, జామి లచ్చయ్య, జామి దాలయ్య, జామీ ఎర్ర, కోట సన్యాసిరావు, జామీ సింహాచలం,లోచర్ల సత్యం తదితరులు చేరారు.

ఉపాధి కూలీలకు అవగాహన

విశాలాంధ్ర - మెంటాడ : మెంటాడ మండలం లోని జయతి , కైలాం, బుచ్చి రాజుపేట గ్రామాల్లో మంగళ వారము జరుగుతున్న ఉపాధి హామీ లబ్ధిదారులను బిజెపి నాయకులు తాడ్డి సూర్యనారాయణ, మన్యపురి అప్పలనాయుడు, చలుమూరీ వెంకటరావు తెలుగుదేశం నేతలు కలిసి బిజెపి ఉమ్మడి అభ్యర్థులను, అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతను సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడం ఏ కాకుండా, కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకొస్తే అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, సాలూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి ని అత్యధిక ఓట్లతో మంచి మెజార్టీతో గెలిపిస్తే ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పథకాలుగా చెప్పుకుని ప్రచారాలు చేసుకుంటున్నారని ఇదంతా ప్రజలు గమని స్తున్నారని వారు తెలిపారు.. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే రాష్ట్ర ప్రజలకు తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట , ఉండడానికిగూడు అన్నీ కూడా దూరం అవుతాయి అన్నారు.

టీకేఎం నుంచి టొయోటా రూమియన్

విశాలాంధ్ర - విజయనగరం : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం), ఈరోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ - ఏటీ ధరతో పాటు ఈ- సీ ఎన్ జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జీ - ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన మరియు ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టికేయం యొక్క తాజా ఆఫరింగ్ ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11,000/- బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసు కోవచ్చు. టికేయం వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కె టింగ్, శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జిఏటి వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టయోటా రూమియన్ కస్టమర్‌లలో ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యకరమైన బుకింగ్‌లకు దారితీసింది అని అన్నారు

సంక్షేమ పథకాలు సీఎం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అం దించిన ఘనత ముఖ్య మంత్రి వైయస్ జగన్ తోనే సాధ్య మని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండలంలోని బొద్దాం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, శృంగవరపుకోట నియోజక వర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ అందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అభివృద్ధి చేసాం ఆశీర్వదించండి సంక్షేమ అందించాం ఆశీస్సులు అందించండి రానున్న ఎన్నికల్లో వైసీపీని బలపరిచి గెలిపించండి అంటూ డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి ప్రజలకు అభ్యర్థించారు. మంగళవారం నగరంలోని 48,49 డివిజన్లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజల సమక్షంలో ఐదేళ్లపాటు సాగించిన అభివృద్ధి సంక్షేమ పాలన గురించి వివరించారు. నియోజకవర్గం స్ఫూర్తి ప్రదాత కోలగట్ల వీరభద్ర స్వామి రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలకరించారు. అభివృద్ధి ప్రదాతకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. గజమాలలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు అయిన సమావేశాలలో కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పాలన అందించాము గనుకనే ఓట్ల అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ఎన్నికలప్పుడే కాకుండా సాధారణ రోజుల్లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నామని గుర్తు చేశారు. మూడు తరాల అనుసంధాన వ్యక్తిగా అందరితో అభిమానాన్ని పెంచుకుని, ప్రజలతో మమేక మవుతున్నామని అన్నారు. కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చిన ప్రజలే తనకు నిజమైన బలమని అన్నారు. 2019 వరకు ప్రజలు తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళికాబద్ధంగా నీటి పంపిణీకి చర్యలు చేపట్టమన్నారు. దాని ఫలితంగా రోజు విడిచి రోజు నీటి సదుపాయం నేడు కలిగిందన్నారు. గాజులరేగ పరిధిలో పది పడకల ఆసుపత్రిని నిర్మించి ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. వైద్య పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సందు సందుల్లో రహదారి నిర్మాణాలను చేపట్టామన్నారు. మరో సారి తమకు అవకాశం ఇస్తే సమస్యలు లేని గాజులరేగగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్ని ప్రాంతాలను పర్యటించామని ఆ పరిస్థితుల్లో తెలుసుకున్న సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించామని అన్నారు. అంతే కాకుండా 5 లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ వెసులు బాటును 25 లక్షల వరకు పెంచారని గుర్తు చేశారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను ఆదుకున్నది వైసిపి శ్రేణులేనని అన్నారు. నాలుగు సార్లు రాష్ట్ర మంత్రిగా, ఓసారి కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు నగరానికి ఏం చేశారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, స్థానిక కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, మన్యాల కృష్ణ, కనుగుల రాజా, పిఎసిఎస్ అధ్యక్షుడు జమ్ము మధుసూదన్ రావు, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి జామాన శ్రీనివాసరావు, పత్తిగిల్లి రవణ తదితరులు పాల్గొన్నారు.

మన ఇల్లు మన పేరుమీద ఉండాలంటే జగన్ పోవాలి... బాబు రావాలి

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : సొంత ఇంటి హక్కు కావాలంటే జగన్ పోయి బాబు రావాలని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళ వారం విజయనగరం పట్టణం 1వ డివిజన్లో గల వేణుగోపాలపురం, హనుమాన్ నగర్ రాజుల పేట, సిద్ది వినాయక్ నగర్ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అదితి గజపతి రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు వంటివని, దేశంలోనే మొదటి సారి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీఆర్ అని, తరువాత నారా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకువెళ్లారని, మహిళల కోసం దీపం పథకం తీసుకువచ్చి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించారని మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలియజేసారు. బాబు అధికారం లోకి వచ్చిన వెంటనే డీఎస్సి పెడతారని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలియజేశారు. డ్రగ్స్ కి బానిసలై యువత వారి జీవితాలను కోల్పోతున్నారని, దిశా చట్టమే లేదని, కేవలం పోలీస్ స్టేషన్లు పెట్టి మహిళలను మోసం చేసారని, మహిళలకు రక్షణ ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. కాబట్టి ప్రజలందరూ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీ గా కలిశెట్టి అప్పలనాయుడు గారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ అన్నారు. రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ఆశయాలు సిద్దాంతాలు ప్రజలకు చేరువచేస్తూ శృంగవరపుకోట నియోజకవర్గంలో శృంగవరపు కోట మండలం, వెంకటరమణపేట గ్రామంలో గొంప క్రిష్ణ మంగళ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి... మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి శృంగవరపుకోట నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన - తెలుగుదేశం - బిజెపి పార్టీలు బలపరచిన ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వీటన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా పరిష్కారం కాని సమస్యలను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పక పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు, జుత్తాడ రామసత్యం (మండల పార్టీ సెక్రటరీ), శృంగవరపుకోట మండలం తెలుగుదేశం, బీజేపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

శృంగవరపుకోట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది

విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర -శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాదని ఉమ్మడి విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం ఎస్.కోట మండలం వెంకటరమణపేట గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మతుకుమల్లి శ్రీభరత్, శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీతో ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి ఇద్దరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని, సమస్యలను గుర్తించి పరిష్కరించే బాధ్యత కూడా తమదేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల మాట్లాడుతూ ఈ గ్రామం టిడిపికి కంచుకోటని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వెంకటరమణపేట గ్రామాన్ని దత్తత తీసుకొని 15 కోట్ల నిధులతో అభివృద్ధి చేశానని తెలి పారు. రాబోయే రోజుల్లో కూడా మరింత అభి వృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండలం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభిద్ధి : మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర - వంగర : టీడీపీ తోనే ప్రజల బతుకుల్లో వెలుగు నింపడమే కాకుండా రాష్ట్రాభివృద్ధి సాధ్య మని మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, సీనియర్ దేశం నాయకులు బోత్స వాసు దేవరావు నాయుడు ప్రజలకు వివరించారు. మంగళవారం సాయంకాలం మండలంలో మద్దు వలస, నీలయ్య వలస, శ్రీహరిపురం, కింజంగి అర్ అండ్ అర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు

వైసీపీలోకి పలువురు జనసేన నాయకులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 20,38వ డివిజన్ల తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన పలువురు వైసిపి తీర్థాన్ని తీసుకున్నారు. కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీలో చేరిన వారందరికీ కోలగట్ల పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. నేటి నుండి వైసీపీ కుటుంబ సభ్యులుగా, నిరంతరం సహాయ సహకారాలు అందించడమే కాకుండా అండగా నిలుస్తామని మాట ఇచ్చారు.ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు సంక్షేమ పాలన అందించారన్నారు. పార్టీ విధానాలు ప్రభుత్వ పాలన కు ఆకర్షితులై పలువురు వైసీపీలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మోసపూరితమైనదని, ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను మభ్యపెట్టి అన్ని వర్గాలను మోసం చేశారని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పాలనంతా అవినీతి మయంగా మార్చారని అన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహితంగా పాలన చేపట్టి దేశంలోనే లంచగొండితనం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మరోసారి ఆయనను ముఖ్య మంత్రిగా గెలిపించినట్లయితే రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధితోపాటు ఉపాధి అవకాశాలను మెరుగు పడతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో 20 వ డివిజన్ నుంచి అత్యధిక మెజార్టీ తమకు వచ్చిందని అలాగే ప్రస్తుత ఎన్నికలలో కూడా భారీ మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు, పార్టీలో చేరిన వారు కృషి చేయాలని కోరారు. 20వ డివిజన్ కార్పొరేటర్ కంటుభుక్త తవిటిరాజు మాట్లాడుతూ తెలుగుదేశం జనసేనలో విసిగి వేసారి వైసీపీలో అనేక మంది చేరుతున్నారన్నారు. ఏ కష్టమొచ్చిన తెలుగుదేశం నాయకులు పట్టించుకోరని, కానీ కోలగట్ల వీరభద్రస్వామి అర్ధరాత్రి అయిన అపరాత్రి అయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తారని అన్నారు. 38వ డివిజన్ వైసీపీ నాయకులు మాట్లాడుతూ బొబ్బాది త్రినాధ రావు మాట్లాడుతూ తాను వైసీపీలో చేరిన నాటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానన్నారు. మూడు విడతలుగా తన అనుయా యులను, పరిచయస్తులను పార్టీలో చేర్చుతు న్నానన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న అభివృద్ధి సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు,నారాయణప్పడు, కరణం రమణారావు, పత్తిగుళ్ళ కృష్ణమూర్తి, సుధీర్ కుమార్, స్వప్పా ప్రసాద్, రుద్రరాజు శ్రీనివాసరాజు, సోనీ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఆరాచక పాలనకు మరి కొద్ది రోజుల్లో అంతిమయాత్ర?

ఎన్నికలు ప్రచార సభల్లో కిమిడి కళా వెంకటరావు

విశాలాంధ్ర - మెరకముడిదాం : రాష్ట్రంలో జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరాచక పాలనకు చరమ గీతం పాడాలని చీపురుపల్లి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకట రావు ప్రజలుకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఎం. గదావలస ఎం. రాయవలస, రామయ్య వలస, రాచగుణం, భీమవరం, శాతం వలస, గ్రామాల్లో ఎన్నికలు ప్రచారం కళా వెంకటరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నుద్దేశించి కళా వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలసిన పరిస్థితి నెలకొంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అప్పులు ఊబిలో కోరుకుపోయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లను నెలకు 4 వేలు రూపాయిలు పెంచటం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వలన ప్రజలుకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. రాష్ట్రం అంతా గంజాయి రాష్ట్రంగా మారటం యువత పూర్తిగా వ్యసనాలుకు బానిస అవ్వటం జరిగిందన్నారు.న్యాయం గురుంచి మాట్లాడే నాయకులుపై అక్రమ కేసులు బనాయించటం అన్యాయం అన్నారు. రాష్ట్రంలో సైకో పాలనకు చరమ గీతం పాడేందుకే కూటమిగా బిజెపి, జనసేన, టిడిపి ఏర్పడటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఎం గదవలస, ఎం రాయవలస,రామయ్య వలస, రాచ గుమడం,భీమవరం, శాతం వలస, గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు వద్దకు వెళ్లి ఓట్లును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె త్రిమూర్తులు రాజు,మండల దేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శి కెంగువ ధనుంజయ, మండల టిడిపి నాయకులు పి సన్యాసినాయుడు, కోట్ల మోతీలాల్ నాయుడు, ఆర్ వరం, సుబ్బరాజు, మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణ వేణి, మండల బిజెపి అధ్యక్షులు సరిది రామనాయుడు మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.